# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



బుధవారం 28 మే 2025


## మీడియాతో నారా లోకేశ్ చిట్ చాట్..

కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో



**ముఖ్యమంత్రి పదవికి అంత తొందరేముంది?**

తదుపరి సీఎం మీరేగా అన్న మీడియా ప్రశ్నకు లోకేశ్ సమాధానం. చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ నాయకులు.. ఆయన ఇంకా యువ నాయకుడే. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం.. ప్రజలకు సేవ చేసేందుకు పదవితో సంబంధం లేదు. అధికారంలోకి వచ్చాం కాబట్టి అంతా బాగుందనే భావన సరికాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తున్నాయి. వీరయ్య చౌదరికి నివాళులర్పించేందుకు వెళ్తే పొగాకు రైతుల సమస్యలు తెలిశాయి. వెంటనే అధికారులను, మంత్రుల బృందాన్ని అప్రమత్తం చేశాం.. పార్టీకి నిరంతరం ఫీడ్ బ్యాక్ అవసరం అనటానికి ఇదో ఉదాహరణ. కింది స్థాయి అభిప్రాయాలపై నిరంతరం చర్చ జరగాలి.. పార్టీ బలంగా ఉండాలి.. సంస్థాగతంగా బాగుండాలి

: మంత్రి నారా లోకేశ్

## పౌరుషాల గడ్డ కడప అడ్డాలో మహానాడు

కడప, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి

మహానాడు వేదికగా జరిగిన పసుపుపండుగ సందర్భంగా కడప గడపలో తెలుగుతమ్ముళ్లు గర్జించారు. పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర మంత్రులు, తమదైన శైలిలో రెచ్చిపోయారు. తమ అధినేత పార్టీ కీర్తిస్తేనే ప్రతిపక్ష పార్టీపై నిప్పులు చెరిగారు. పౌరుషాల గడ్డ కడప అడ్డాలో తమ సత్తా చాటేందుకు మహానాడు వేదికను ఎంచుకున్నారు. మాజీ సిఎం జగన్ ఇలాక కడపలో చరిత్రలో నిలిచిపోయే విధంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు తరలివచ్చి సందడి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ఆ పార్టీ కేడర్‌తో కడప నిండిపోయింది. నగరం ఎటు చూసినా స్వాగత కటౌట్లు, తోరణాలు, జెండాలతో నిండిపోయింది. నగరమంతా పసుపుమయమైంది. రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధివైపు పయనింపచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజనలో భాగంగా విభజన చట్టంలో పొందుపరచిన కడప స్టీల్ పరిశ్రమను త్వరలో పనులు చేపడతామని లోకేష్ పేర్కొనడంతో కడప ప్రజల్లో నూతనోత్సాహం కనిపించింది. రాయలసీమపై ప్రత్యేక దృష్టి పెడతామని చంద్రబాబుతో పాటు మంత్రులు సభావేదికగా తెలిపారు.

# సీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం



కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో

గత ఏడాది అధికారం చేపట్టాక తెలుగుదేశం పార్టీ మొదటగా కడపలో తలపెట్టిన మహానాడు గురువారం కడప గడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ అతిరధ మహారథులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నేతలు హాజరు కాగా మొదటి రోజు సభ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చందద్రాబునాయుడు మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఘన విజయాన్ని అందుకున్నామని చెప్పారు. అన్నదాత సంక్షేమానికి పెద్దపీత వేస్తున్నామన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు. కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఆగస్టు 15 నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్ల అవసరం లేదని వాటి రద్దు తోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారధి, సవిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పేదరికంలేని సమాజమే టిడిపి లక్ష్యం : మంత్రి నారా లోకేష్

మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. మేము జగన్ కుటుంబాన్ని ఒక్క మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కల్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు. సమాజంలో ఆడ వాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఎమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదంచబోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాల, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మాణిస్తారని తెలిపారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. విఆర్ఎస్ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు.

### ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా పొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

### కార్యకర్తలక అండగా ఉంటాం : మంత్రి అచ్చైనాయుడు

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.



వార్త అంశాలను అధ్యయనం చేస్తున్న మంత్రి



## వైసీపీకి ప్రజలే చెక్కు పెడతారు..

**కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి..**

కడప కార్పొరేషన్, మే 27 ప్రభాతవార్త:



రాయలేని సీమ రతనాల సీమ రాయలసీమ నడిబొడ్డులో కడప జిల్లాలో అంగరంగ వైభవంగా ఈరోజు మహానాడు తెలుగు పండగ నడుస్తుంది. పసుపు పండగ నడుస్తుంది. జన ప్రభంజనం తరలివచ్చిందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుందని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు తీవ్రంగా నష్టపోయారని బాధను వ్యక్తం చేశారు. వైసీపీకి ప్రజలే చెక్ పెడతారని వ్యాఖ్యానించారు. మంగళవారం కడప మహానాడు ప్రాంగణంలో తొలిరోజు మీడియాతో కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగానే కాక కడప జిల్లా నుంచి కూడా ప్రతి తెదేపా కుటుంబ సభ్యులు తరలివచ్చారన్నారు. మహానాడు కార్యక్రమం భవిష్యత్తుకు పునాది అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు మంత్రి నారా లోకేష్ మార్పు తెచ్చారని, ఆరు సూత్రాలలో మహిళలకు అవకాశం కల్పించారని చెప్పారు. అలాగే యువతకు, రైతులకు మేలు జరిగేలా రూపొందించారని తెలిపారు.

## కడప గడపలో పసుపు తోరణం..

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు..**

కడప కార్పొరేషన్, మే 27 ప్రభాతవార్త:



గత 43 ఏళ్లగా కార్యకర్తలు పసుపు చొక్కలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజవరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం కడప మహానాడులో ప్రజలను ఉద్దేశించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో 2022లో ఒంగోలులో మహానాడు కార్యక్రమం కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని తెలిపారు. 2023లో రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలు నినాదాలుతో మారు మోగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94 శాతం స్ట్రైక్ రేటుతో టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. మొట్టమొదటిసారిగా మహానాడు కడప గడపలో పసుపు తోరణం కట్టి ఎంతో వైభవంగా జరుగుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ అటు కార్యకర్తలు ఇటు ప్రజల గుండెల్లో స్థానం పొంది ప్రజానాయకుడిగా ఎదిగారని కీర్తించారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయకత్వ స్ఫూర్తితో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.

## చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు

**కడప ఓ ట్రెండ్ సెట్టర్‌గా మారడం ఖాయం**

### అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మే 27, ప్రభాతవార్త:

మహానాడు ఉమ్మడి కడప జిల్లా రూపు రేఖలు మార్చేలా జిల్లాకు ఓ మైలురాయిగా, ట్రెండ్ సెట్టర్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు అన్నారు. మొదటి రోజు మహానాడులో మంగళవారం ఆయన పాల్గొన్నారు. పార్టీ ఇచ్చిన మహానాడు కిట్లను క్రియాశీలక సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడపలో మహానాడు నిర్వహించడం వెనుక సీఎంకు రాయలసీమపై ఉన్న ప్రేమానురాగాలు, నమ్మకం స్పష్టం చేసిందన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 10సీట్లకు గాను 7సీట్లలో పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని 10సీట్లలో కూడ మరళా గెలిచేలా ప్రజల విశ్వాసం ఈ మహానాడుతో తెలుగుదేశం పొందడం ఖాయం అన్నారు. కడప జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో ప్రణాళికలు సిద్ధం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. ఇది ప్రజల పార్టీగా తెలుగుదేశం పార్టీ పైన ఉన్న నమ్మకాన్ని స్పష్టం చేసిందన్నారు. రాయలసీమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మహానాడులో చర్చించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర భావి నేతగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో అంకిత భావంతో రాష్ట్రం కోసం పనిచేస్తున్నారని కొనిఆడారు. ప్రజల మనసు చూరగొన్న యువనేతగా యువగళంతో సత్తా చాటారని పేర్కొన్నారు. 29వ తేదిన మహానాడుకు రాజంపేట నియోజికవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా నుంచి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని జగన్‌మోహన్ రాజు పిలుపునిచ్చారు.



.మహానాడు కిట్లను పంపిణీ చేస్తున్న అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు

## కన్నుల పండువగా మహానాడు

**- సీఎంకు స్వాగతం పలికిన కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి**

పెండ్లిమర్రి, కమలాపురం, మే 27, ప్రభాతవార్త:

మహానాడు కార్యక్రమం సందర్భంగా మంగళవారం పండగ వాతావరణం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం వద్ద జరిగింది. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ఘనంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో స్వాగతం పలికారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి సంపూర్ణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యలు తెలుసుకొని వెన్నంటే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మహానాడులో ఎమ్మెల్యే 29న జరిగే బహిరంగ సభకు భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు తరలి వస్తారన్నారు. మహానాడు ఏర్పాట్లకు రాత్రింబవళ్లు కష్టపడి పని చేయడం జరిగిందని ప్రతి కార్యకర్త, నాయకులకు అభినందనలు తెలిపారు. కమలాపురం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోందని మరింత అభిచేయడానికి కృషి చేస్తున్నామన్నారు. టీడీపీ కార్యకర్త అందుబాటులో ఉంటూ మహానాడు విజయానికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహానాడు మన జిల్లాలో నిర్వహించడం శుభ పరిణామమని మహానాడు విజయానికి శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కార్యకర్తల ప్రాణ త్యాగాలతో టిడిపి అధికారం..

### తెదేపా పాలనలో వ్యవసాయం పండుగ.. మంత్రి అచ్చం నాయుడు..



కడప కార్పొరేషన్ మే 27 ప్రభాతవార్త:
గత 43 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణంలో కష్టాలు సుఖాలు ఎదుర్కొన్నామని, టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మేలు చేసిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసి వాటి పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. మంగళవారం కడప మహానాడులో ప్రజలను ఉదేశించి మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పానాల్లో సమస్యలు వచ్చినా తట్టుకుని నిలబడ్డామని చెప్పారు. ఎందరో కార్యకర్తలు ప్రాణ త్యాగాలు చేశారని, ఆస్తులు కోల్పోయారని బాధను వ్యక్తం చేశారు. కార్యకర్తల అండతో, ప్రజల అభిమాన సహకారంతో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అందుకే కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. గత వైసిపి పాలనలో వ్యవసాయం, నీటిపారుదలను అస్తవ్యస్తం చేసిందని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదని, పంటలు కొనలేదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారని చెప్పారు. జగన్ ప్రభుత్వం రూ.16 వందల కోట్లు బాకీ పెట్టిందని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక అప్పు తీర్చిందని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా చేశామని తెలిపారు. 24 పంటలు 11 కస్టర్లుగా చేశామని, సీమలో 9 పంటలకు ప్రాధాన్యత ఇచ్చామని, అలాగే రైతులకు యంత్ర పరికరాలు అందిస్తామని కూడా చెప్పారు.

# కడప మహానాడు ప్రభంజనం..

### ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి నేత వాసు..




కడప కార్పొరేషన్, మే 27 ప్రభాతవార్త:
కడప గడపలో మహానాడు మొదటిరోజు ఒక ప్రభంజనంలా జరిగింది.. జన సముద్రాన్ని తలపించింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు నూతనోత్సాహంతో కదం తొక్కారని రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. మంగళవారం కడప మహానాడులో రెజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వారు సందర్శించారు. అనంతరం నాయకులతో సమీక్షలో సమావేశంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ బ్లడ్ క్యాంప్‌లో మొదటి రక్తదాతగా శ్రీనివాసుల్ రెడ్డి సేవ అందించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో కలిసి సభా వేదిక పైన విచ్చేసిన నాయకులను ఆత్మీయంగా కలిశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి గారు, మహానాడు ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగిలిన రెండు రోజులు కూడా ఇదే ఉత్సాహంతో కొనసాగాలని, ప్రతి ఒక్కరు పాల్గొని మహానాడును విజయవంతం చేయాలని ఆశిస్తున్నట్లు వారు చెప్పారు.

## పంచాయతీ కార్మికులకు సమ దుస్తులు పంపిణీ



పీలేరు మే 27 ప్రభాతవార్త :
పీలేరు గ్రామపంచాయతీ కార్మికులకు సమ దుస్తులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాషా, ఈఓ గురు మోహన్ తెలిపారు. పంచాయతీ కార్మికులకు ప్రతి ఏడాది అందించే యూనిఫాంలో భాగంగా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు, నీటి సరఫరా చేసే సిబ్బందికి, విద్యుత్ కార్మికులకు ఒక్కొక్కరికి రెండు జతల వంతున యూనిఫామ్ పంపిణీ చేశామన్నారు. అలాగే కార్మికులకు అందాల్సిన ఇతర వస్తువులను కూడా త్వరలో పంపిణీ చేయనున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ గురుమోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, వార్డు సభ్యులు ఆబిద్, విక్టరీ వెంకటరమణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, పిక్కా రమణ, కాలేష, ఫర్మాన్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ విగ్రహాలు కనపడకుండా

# పచ్చ తోరణాలతో టీడీపీ శ్రేణుల దుశ్చర్య

### తోరణాలను తొలగించాలని డీఎస్పీ, కమిషనర్ వినతి పత్రం ఇచ్చిన వైసీపీ నాయకులు

పులివెందుల,మే27,ప్రభాత వార్త:
ప్రజల ఆరాధ్య దైవం అయిన దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు కనపడకుండా టీడీపీ శ్రేణులు పచ్చ తోరణాలతో నింపడం మంచి పద్ధతి కాదని వెంటనే తొలగించాలి అని వైసీపీ నాయకులు డీఎస్పీ , మున్సిపల్ కమిషనర్ రాముడులకు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కడప పట్టణంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పులివెందుల ప్రాంతంలో విచ్చలవిడిగా జెండాలు తోరణాలు కడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నారనీ, దివంగత నేత పులివెందుల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలకు తెర లేపుతూ తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన పసుపు తోరణాలు జెండాలు ఏర్పాటు చేసి వైఎస్సార్ విగ్రహాలు కనిపించకుండా చేసి పులివెందుల ప్రజల, వైఎస్సార్ అభిమానుల మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారనీ ఈ దుశ్చర్యల వలన ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారన్నారు. కావున పులివెందుల ప్రాంతం లో వైఎస్సార్ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలను, తోరణాలను వెంటనే తొలగించి ఆహ్లాద వాతావరణానికి నాంది పలకాలని డీఎస్పీ, మునిసిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ ఛైర్మెన్ రసూల్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ వైస్ ఛైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసిపి సీనియర్ నాయకులు కోడి రమణ ఇతర వైసీపీ నాయకులు హరి, జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## యోగాతో మానసిక ఉల్లాసం కలుగుతుంది : ఎంపీడీవో

ముద్దనూరు, మే 27, ప్రభాతవార్త:
మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ నందు మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో ముకుందారెడ్డి పర్యవేక్షణలో యోగ గురువులు జ్యోతి, శ్రీ రామ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ క్రమ తప్పకుండా యోగా చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు, పని ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఏవో పరిపూర్ణ అరుంధతి, ఆయుష్ డాక్టర్ సూర్యకుమారి, ఏపీఓ గంగయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ హెచ్ జి గ్రూప్ మెంబర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా నేర్చుకో ఆయుస్సు పెంచుకో

రామసముద్రం మే 27 ప్రభాతవార్త .



యోగాంధ్ర లో భాగంగా మంగళవారం జడ్పీ హైస్కూల్ ప్రాంగణం లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా ట్రైనర్ పీడీ చంద్ర శేఖర్, యోగా ప్రాముఖ్యతను తెలుపుతూ యోగా శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఎంపిడిఓ భానుప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఒత్తిడిని అధిక మించి మానసికంగా ఉల్లాసంగా ఉండొచ్చన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో భాగంగా ప్రతి రాష్ట్రం లోను నెల రోజులు పాటు యోగా శిక్షణా కార్యాక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. యోగాలో అనేక రకాలుంటాయని వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగాతో మంచి జీవన శైలి అవర్చుకోవచ్చన్నారు. రోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. యోగాంధ్ర యోగా కార్యక్రమాన్ని 28తేది బుధవారం మదనపల్లి బి టి కాలేజి క్రీడా మైదానం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడిఓ భానుప్రసాద్,ఎం ఈ ఓ డాక్టర్ లీల, పీడీ చంద్రశేఖర్, సచివాలయం సిబ్బంది,ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో పోలీసులు యువకులపై దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధం

### - వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి యోబు



జమ్మలమడుగు, మే 27, ప్రభాతవార్త:
రాను రాను రాష్ట్రంలో లోకేష్ బాబు యొక్క రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఏపీలో కొందరు పోలీసులు మాత్రమే ప్రభుత్వానికి అనుకూలంగా చంద్రబాబు ప్రభుత్వంలో దళితులపై, మైనార్టీ యువకులపై కఠిన చర్యలు తీసుకోవడం దారుణమని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి యోబు మండిపడ్డారు. కేవలం దళిల బిడ్డలపై దళితులపై దాడి చేయడం ఏమిటని అదే అగ్రవర్ణాల వారిపై ఏనాడైనా ఇలా లాఠీ ఛార్జి చేశారా అని ప్రశ్నించారు. ఇటువంటి చర్యల వల్ల కక్ష సాధింపుతో యువలను కొట్టడం వల్ల మంచిగా డ్యూటీ చేసే వారికి కూడా చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇప్పటికైనా చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

## నాటుసారా విక్రేత అరెస్ట్

కలికిరి, మే 27, ప్రభాతవార్త:
మండలంలోని గుండ్లూరు గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నాటు సారా విక్రయిస్తున్న రోనక్ బాషా (35)ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐ లత తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై సుభాషిని, పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

## మహానాడుకు తరలిన టీడీపీ నాయకులు

దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:
కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లారు. మహానాడులో భాగంగా మొదటి రోజు ప్రతినిధుల సమావేశానికి ప్రతి గ్రామం నుండి 5, 6 మంది కార్యకర్తలు, నాయకులు వెళ్లారు. మండలంలోని పార్టీ కార్యాకర్తలను నాయకులను మండల టీడీపీ కన్వీనర్ వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. అక్కడ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించారు. కార్యక్రమానికి వెళ్లిన వారిలో టౌన్ ఇంచార్జ్ పాపినేని రాంబాబు, తెలుగు రైతు నియోజికవర్గం అధ్యక్షుడు సంజీవరెడ్డి, తహార్ హుస్సేన్, పంగా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వం వికాసం జీవితంలో ఎంతో ముఖ్యం

### డాక్టర్ అరవింద్ చే విద్యార్థులకు కౌన్సిలింగ్



కురబలకోట మే 27 ప్రభాతవార్త
మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్), మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థుల కు"రీప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అరవింద్ నూతలపాటి, ప్రఖ్యాత కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ మరియు వ్యక్తిత్వ వికాసం పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత పెరుగుదల మరియు భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించే లా ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ లక్ష్యం ఎంతో ముఖ్యమని, దానిని సాధించడానికి కృషిచేయాలని ఆయన అన్నారు. డాక్టర్ అరవింద్ విద్యార్థి జీవితంలో మనస్తత్వ పరివర్తన యొక్క ప్రాముఖ్యతను, యువ అభ్యాసకులు వ్యక్తిగత మరియు విద్యా సవాళ్లను అధిగమించడానికి సానుకూల ఆలోచన, స్వీయక్రమశిక్షణ మరియు భావోద్వేగ మేధస్సును పెంపొందించుకునేలా ఆయన ప్రోత్సహించారు. ప్రతికూల ఆలోచనా విధానాలను తిరిగి రూపొందించడానికి, ఒత్తిడిని నిర్వహించడానికి మరియు స్థితిస్థాపకతను పెంపొందించడానికి పద్ధతులపై ఆయన విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మన ఆలోచనా విధానం, మన భావనలు, మన ప్రవర్తన మరియు మన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. వ్యక్తిత్వ వికాసం మన జీవితంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని, మనకు మంచి సంబంధాలను ఏర్పరచుకోవడానికి, ఉద్యోగంలో రాణించడానికి మరియు మన లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుంది అన్నారు. విద్యార్థులు ఏదైనా నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా తీసుకోవాలని, కార్పొరేట్ వ్యవస్థలో కావచ్చు, పోటీ ప్రపంచంలో కావచ్చు, మనం తీసుకునే ప్రతి నిర్ణయం మనల్ని అధఃపాతాళంలోకో, ఆకాశపు అంచులవరకో తీసుకెళ్లే అవకాశం ఉంది అని అన్నారు. వారి భవిష్యత్ కు కూడా ఇది చాలా అవసరం అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకు వెళ్లాలా, హయ్యర్ ఎడ్యుకేషన్ కు వెళ్లాలా అనేది కూడా వారి నిర్ణయం పై ఆధారపడిఉంటుందని, కావున మన ఆలోచనలు చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఫస్ట్ ఇయర్ కో ఆర్డినేటర్స్ చంద్రమోహన్, సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ యూ. విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యోగా శిక్షణకు అధికారులు తప్పక హాజరుకండి.

చిట్వేలి,మే 27, ప్రభాతవార్త:
చిట్వేలి ఉన్నత పాఠశాలలో నేడు అనగా మే 28 బుధవారం ఉదయం 6 గంటలకు నిర్వహించే యోగా శిక్షణ కార్యక్రమానికి మండల అధికారులందరూ తప్పక హాజరు కావాలని ఎంపీడీవో మోహన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని శాఖలఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని సిబ్బందితో తప్పక హాజరు కావాలన్నారు. అనువైన దుస్తులు ధరించి యోగ మ్యాట్ తమ వెంట తీసుకురావాలన్నారు. హాజరుకాని వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో మోహన్ తెలిపారు.



# వినోదంతో కూడిన విజ్ఞానం

### : చిన్నారుల్లో సృజనాత్మకత పెంపొందేలా వేసవి శిక్షణ శిబిరాలు



బద్వేలు అర్బన్, మే 27, ప్రభాతవార్త ;
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 5వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. సంవత్సరమంతా హోంవర్క్ లు, అసైన్మెంట్లు, పరీక్షలతో మానసికంగా చదువుకే అంకితమైన చిన్నారులకు. గ్రంథాలయంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలు ఆటవిడుపుగా మారాయి. బద్వేలు లోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు . వేసవి సెలవులు ఎప్పుడెప్పుడు వస్తాయా అంటూ చిన్నా రులు ఎదురు చూస్తూ ఉంటారు. సెలవుల్లో అమ్మమ్మ, నానమ్మ ఊళ్లకు వెళ్లి నెల రోజుల పాటు హాయిగా గడపవచ్చునని వారి ఆశ. అయితే సెల్ ఫోన్లు, టీవీల కారణంగా చిన్నారుల దైనందిన అల వాట్లలో వచ్చిన మార్పుల కారణంగా అవే వేసవి సెలవులు వారికి పెద్ద శాపంలా మారవచ్చునంటున్నారు పలువురు మానసిక శాస్త్ర నిపుణులు. అప్పటి వరకు పుస్తకాల నడుమ గడిపిన చిన్నారులు సెలవుల్లో దొరికిన విరామంలో సామాజిక మధ్యమాలకు అలవాటుపడితే పెద్దప్రమాదమే పొంచి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో పిల్లలు వాటికి అలవాటు పడకుండా వారిని డ్రాయింగ్, డ్యాన్స్, చెస్, కథలు రాయడం, కథలు వినడం వంటి అనేక సృజనాత్మక కళలు, క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని వారు సూచిస్తు న్నారు. పెద్దపెద్ద పట్టణాల్లో అయితే అనేక సంస్థలు వేసవి సెలవుల్లో ప్రత్యేకంగా పిల్లల కోసం అనేక రంగాల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుంటాయి. అయితే ప్రభుత్వం చిన్నారుల కోసం ప్రత్యేక వేసవి విజ్ఞాన శిబిరం నిర్వ హిస్తోంది. గ్రంథాలయం ఉన్న ప్రతి ఊరిలోనూ ఈ శిబిరాలను ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో బద్వేలు లోని గ్రంథాలయం లోనూ చిన్నారులకు క్యారమ్స్, చెస్, క్రాఫ్ట్ , డ్రాయింగ్, పుస్తక పఠనం, కథలు చెప్పడం, ఆంగ్లంపై ఆసక్తి పెంపొందించేలా కథల రూపంలో వివరించడం , రాయడం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. వేసవి సెలవులలో విద్యార్థులు, చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపయోగ పడతాయని పలువురు ఉపాధ్యాయులు సైతం బల పరుస్తున్నారు. ప్రస్తుతం ఈ శిక్షణ శిబిరంలో 22 నుంచి 25 మంది వరకు చిన్నారులు ప్రతిరోజూ అనేక అంశాల్లో శిక్షణ పొందుతున్నారు.. వేసవి సెలవులు ఈ ఏడాది ఏప్రిల్ మాసం చివరి నాటి నుంచి మొదలయ్యాయి. చిన్నారులకు డ్రాయింగ్, చెస్, క్యారెమ్స్, సంగీతం, శాస్త్రీయ నృత్యం, , కథలు రాయడం, కథలు చెప్పడం వంటి అనేక అంశాల్లో ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పిస్తున్నారు . ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి మ ధ్యాహ్నం 11 గంటలు వరకు శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

**సృజనాత్మకతకు చిరునామా గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు :**
వేసవి విజ్ఞాన తరగతులను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలనీ, ఆయా రంగాల్లో నిష్ణాతుల ద్వారా ఉచితంగా బోధిస్తున్నారని,. ఏడాది పొడవునా పుస్తకాలతో పోటీ పడే చిన్నారులు వేసవి సెలవుల్లో తమలో దాగి ఉన్న సృజనాత్మకతను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఉపయోగపడుతుందని ఎటువంటి రుసుము లేకుండా కేవలం విద్యా ర్థుల సంపూర్ణ మానసిక వికాస అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాన్ని తల్లిదండ్రులు సద్విని యోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రంథాలయాధికారిని లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం నాటి శిక్షణ కార్యక్రమంలో ఆర్ట్, పేపర్ క్రాఫ్ట్ శిక్షణ తరగతులలో ప్రజాదరణ పొందిన ఆర్ట్స్ మాస్టర్ ఎల్.క్రాంతి రత్న ఆధ్వర్యంలో ఆసక్తికరం గా జరిగాయి. పిల్లలు ఎంతో ఇష్టంగా చిత్రాలు గీశారు. రకరకాల పేపర్ కళాకృతులను ఆవిష్కరించారు. వాటి తయారీలో మెళకువలను ఎంతో సులభశైలిలో నేర్పారు. బాల్యం నుండే సృజనాత్మకత, ప్రకృతి పరిశీలన అలవరుచుకొని వాటిని చిత్రకళా రూపంలో గీసి మనసు ఉల్లా సంగా ఉంచుకొనే అవకాశం ఆర్ట్స్ కు ఉన్నదని, కాబట్టి ప్రభుత్వం కూడా బాగా ఆలోచించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ఆర్ట్స్ మాస్టర్ ను నియమించాలని, అలాగే హాస్య కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు ప్రభు త్వం విరివిగా సరఫరా చేసి పిల్లలకు గ్రంథాలయాలలో అనుసంధానాన్ని పెంచాలని క్రాంతి రత్న సూచించారు.

## ఇక వైయస్సార్ కడప జిల్లా ఎట్టకేలకు మళ్లీ కడప వచ్చి చేరింది...

### కాదనకు నా మాట కడప రాయ... నిజమైంది గెజిట్ ప్రకటించిన ప్రభుత్వం

రాజంపేట అర్బన్,మే 27 ప్రభాతవార్త ;
కడప జిల్లా పేరు మరోసారి మారింది. గతంలో పోయిన కడప ఎట్టకేలకు మళ్లీ వచ్చి చేరింది. కడప అనే మూడు అక్షరాలు గతంలో దూరమై ఇప్పుడు దగ్గరయ్యాయి.ఖీకాదనకు నా మాట కడప రాయఖీ అని పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య దేవుని కడప వేంకటేశ్వరుడిని కీర్తిస్తూ సంకీర్తన రాసుకున్నాడు. దేవుని కడప వేంకటేశ్వరుడిని కీర్తిస్తూ. అలా ఆ మహనుభావుడు ముందుగానే చెప్పకనే చెప్పాడు ఎప్పుడో!కడప అనే పేరంటే ఈ గడ్డపైన పుట్టిన ప్రతివారికీ అమ్మంత అభిమానం. ఊరంత అనురాగం. గుండెలో రక్తంతో పాటూ సరఫరా అవుతూ దేహమంతా ప్రవహించే ఆత్మీయ సెంటిమెంట్. మాది కడప అని చెప్పే సందర్భంలో కళ్ళల్లో మెరిసే ఒక చిన్నపాటి గర్వం అని జాతీయ సాహితీ అవార్డు గ్రహీత జిల్లాకు చెందిన వేంపల్లి గంగాధర్ కుండ బద్దలు కొట్టారు.మాట్లాడేటప్పుడు ఖీ కడప అని అంటావు రాసేటప్పుడు మాత్రం కుడుప ( CUDDAPAH )అని రాస్తావు ఏమిటిది అంటారు. ఏమి రాసినా పిలిచేది కడప. ఇది కడప కు ఉన్న బ్రాండ్.చరిత్ర దారి వెంబడి ప్రయాణం చేస్తే కడప చారిత్రిక నేపథ్యం తెలుస్తుంది. హిరణ్యకారాష్ట్రం కడప జిల్లాకు మౌర్య చక్రవర్తుల కాలంలో "హిరణ్యక రాష్ట్రం" అనే పేరు ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. హిరణ్య" అంటే సంస్కృతంలో బంగారం. రాష్ట్రం అంటే ప్రాంతం.మౌర్య చక్రవర్తి అశోకుడు దక్షిణ భారతంలో తన పాలన విస్తరించాడు. కడప ప్రాంతం మౌర్య సామ్రాజ్యంలో ఒక భాగంగా ఉండేది. మౌర్యుల కాలంలో బౌద్ధ ధర్మం విస్తరించింది. కడప జిల్లాలో బౌద్ధారామాలు , బౌద్ధ పాదాలు పలు ప్రాంతాల్లో లభించాయి.బౌద్ధ కాలంలో భూములకు, గ్రామాలకు పేరు పెట్టడంలో ధనసంపదను సూచించే పదాలు (హిరణ్య, సువర్ణ, రత్న) తరచూ కనిపించేవి. కడపను"దేవుని గడప"గా పిలుస్తారు. కడపను కృపానగరం" అని పిలవడం కూడా జరిగిందని చరిత్ర చెబుతోంది. కృపాచార్యులు మహాభారతంలో ఒక ప్రముఖ పాత్ర, హస్తినాపురంలో దుర్యోధనుడు మరియు పాండవులకు గురువుగా ఉన్నవారు.దేవుని కృపకు ద్వారం అనే భావన తో పిలిచేవారు. "కడప" అనే పదానికి తెలుగు పురాణాలలో "ద్వారము" అనే అర్థం ఉంది. తిరుమలకు తొలి గడప కడప అనే మాట ఎప్పటి నుంచో వాడుకలో ఉంది. ఇటు నుంచి శ్రీశైలానికి వెళ్లడానికి కూడా కడప ద్వారం అవుతోంది. అటు వైష్ణవులు, ఇటు శైవులు మధ్యలో ఉన్న కడప ను ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలుపుకున్నారు.బ్రిటీష్ కాలంలో..."Cuddapah" ; బ్రిటిష్ అధికారులు స్థానికంగా వినబడే పదాలను ఆంగ్ల ఉచ్చారణకు సరిపోయేలా రాసే ప్రయత్నం చేశారు. Kadapa" అనే పేరును వారు విన్న విధంగా రాసారు అయితే అది "Cuddapah" అయింది. తెలుగు భాష కోసం కృషిచేసిన ఆంగ్లేయుడు సి.పి. బ్రౌన్ కడపను దితిదీతిశితి గా రాయడం కొన్నిచోట్ల కనిపిస్తుంది. "కడప" అనే పేరు తెలుగు పదం "గడప" నుండి వచ్చింది.దీనర్థం ప్రవేశ ద్వారం. ఇది తిరుమలకు వెళ్లే మార్గంలో ఉన్న ప్రవేశ ద్వారం కావడం వల్ల ఇది"గడప"గా పిలవబడింది. కాలక్రమేణా ఖీగడప "కడప"గా రూపాంతరం చెందింది. కడప జిల్లా పేరు "Cuddapa" నుండి "Kadapa"గా 2005 ఆగస్టు 19న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. బ్రిటిష్ పాలన కాలం నుండి కొనసాగుతున్న "Cuddapah" అనే జిల్లా పేరును, స్థానిక ఉచ్చారణకు దగ్గరగా ఉండేలా "Kadapa"గా మారుస్తూ అధికారిక ఉత్తర్వును జారీ చేసింది. ఈ మార్పు వెనుక ప్రధాన ఉద్దేశ్యం – స్థానిక భాషా, ఉచ్చారణ పద్ధతులకు గౌరవం ఇవ్వడం, భౌగోళిక గుర్తింపులో ఖచ్చితత్వం కల్పించడమే. అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నేతృత్వంలో ఈ పేరు మార్పు జరిగింది. అదే సమయంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న జి. అశోక్ కుమార్ ఈ ప్రక్రియను స్థానిక పరిపాలనలో అమలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005లో విడుదల చేసిన అధికారిక ఉత్తర్వు (బివీ) ద్వారా ఈ మార్పు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా అమలులోకి వచ్చింది. ఈ మార్పు కడప జిల్లా చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచింది, ఎందుకంటే ఇది బ్రిటిష్ కాలపు ఆధిపత్య గుర్తును తొలగించి, స్థానిక ప్రజల భావోద్వేగాలకు తగిన గౌరవాన్ని అందించింది. ఆ తర్వాతకడప జిల్లా పేరును"వై.ఎస్.ఆర్ జిల్లా"గా మార్పు జరిగింది. కడప జిల్లా పేరును"వై.ఎస్.ఆర్ జిల్లా"గా మార్పు చేయడం 2010 జూలై 8న అధికారికంగా జరిగింది. అప్పటి ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి మృతి (2009 సెప్టెంబర్ 2) అనంతరం ఆయన సేవలకు నివాళిగా ఈ నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్ స్వస్థలం అయిన కడప జిల్లాకు ఆయన పేరును పెట్టాలనే ఉద్దేశంతో ఈ మార్పు జరిగింది. అప్పటి కడప కలెక్టర్ జిల్లా కలెక్టర్‌గా బి. శశిభూషణ్ కుమార్ ఈ మార్పును జిల్లా పరిపాలనలో అమలు చేశారు. రెవెన్యూ శాఖ ఉత్తర్వు (బివీ) ద్వారా ఇది అధికారికంగా గెజిట్‌లో ప్రచురించబడింది. అప్పటి నుంచి కడప జిల్లా అన్ని ప్రభుత్వ రికార్డుల్లో "వై.ఎస్.ఆర్ జిల్లా"గా గుర్తింపు పొందింది.వైయస్సార్ జిల్లా" పేరును "శ్రీఖీ కడప"గా మార్చాలని లేఖ వైయస్ మరణం తర్వాత ప్రతిపక్ష హోదాలో పలబార్లు కడప జిల్లా పర్యటన వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వైయస్సార్ జిల్లా పేరుకు కడప కలపాలని పలు విజ్ఞప్తులు లేఖలు, అందాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ 2024 అక్టోబర్ 4న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి లేఖ రాసి, "వైఎస్సార్ జిల్లా" పేరును "వైఎస్సార్ కడప జిల్లా"గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ లేఖలో ఆయన కడప జిల్లాకు ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. కడపను "దేవుని గడప"గా పిలుస్తారని, ఇది తిరుమల శ్రీవారిని దర్శించేందుకు వెళ్లే భక్తులకు ముఖ్యమైన ఆధ్యాత్మిక స్థలమని పేర్కొన్నారు.కడప పేరు స్థానిక ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, గత ప్రభుత్వం "కడప" అనే పేరును తొలగించి "వైఎస్సార్ జిల్లా"గా మార్చడం ప్రజల మనోభావాలను గాయపరిచిందని అన్నారు.కాబట్టి, చారిత్రక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, జిల్లా పేరును "వైఎస్సార్ కడప జిల్లా"గా పునర్నామకరణ చేయాలని కోరారు. ఈ లేఖలో సత్యకుమార్ గారు, కడప జిల్లా పేరు మార్పు ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి పైన కడప జిల్లా కలెక్టర్‌గా డా. శ్రీధర్ చెరుకూరి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి ప్రభుత్వానికి తన నివేదిక అందజేశారు.

# అంబేడ్కర్ పోరాటంలో రమాబాయి కృషి మరువలేనిది



రమాబాయి 90 వ వర్ధంతి వేడుకలు

**పీలేరు మే 27 ప్రభాతవార్త :**
బాబా సాహెబ్ అంబేడ్కర్ జీవితంలో కాని ఆయన చేసిన పోరాటంలో కాని రమాబాయి అంబేడ్కర్ కృషి మరువలేనిదని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ అన్నారు. నేడు స్థానిక మాలమహానాడు కార్యాలయంలో మండల యువజన అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో రమాబాయి అంబేడ్కర్ 90వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, సీపీఐ నాయకులు తప్పాయి వెంకటేష్ లు మాట్లాడుతూ రమాబాయి అంబేడ్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ అంబేడ్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయని వారు అన్నారు అంబేడ్కర్‌కి ఎల్లవేళల తోడు ఉంటూ ఎన్నో కష్టాలను అనుభ విస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని వారు తెలిపారు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఉన్నత చదువులకోసం లండన్ వెళ్ళినప్పుడు ఎన్నో కష్టాలను అనుభవించి కుటుంబ బాధ్యతలను రమాబాయి ఒక్కరే నేరవేర్చుకుంటూ తన పిల్లలు ఆకలితో, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన సందర్భంలో కూడా ఆమె అంబేడ్కర్‌కి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని వారు అన్నారు అంబేడ్కర్ మనకు ఎంత చేశారో అంతే అంబేడ్కర్ గారికి రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని వారు అన్నారు రమాబాయి త్యాగాల నిలువెత్తు రూపము బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బి. సి. నాయకులు కాయితి రవి, మాలమహానాడు మండల కార్యదర్శి మద్దెల బాల గంగాధర్, కార్యవర్గ సభ్యులు తుమ్మల రవిచంద్ర, రమేష్, రెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కిశోరీ వికాసం.. భవితకు సోపానం



**గాలివీడు, మే 27(ప్రభాతవార్త):**
కిశోరీ వికాసం భవితకు సోపానం అని లక్కిరెడ్డిపల్లి సీడీపీఓ వై.పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని పందికుంట–1 గ్రామ పంచాయతీ పరిధిలో కిశోరీ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్షన్ 8 సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో కిశోర్ బాలికల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే కిశోరీ వికాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వై.అరుణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, ఇరగమ్మ, దిల్షాన్, సావిత్రి, కిశోర బాలికలు, ప్రజలు పాల్గొన్నారు.

## పుత్తా ఆధ్వర్యంలో తరలిన తెలుగు తమ్ముళ్లు



**సిద్దవటం మే 27 ప్రభాతవార్త**
రాజంపేట నియోజకవర్గం నుండి పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో మంగళవారం మహానాడు కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. సిద్దవటం మండలంలోని భాకరాపేటకు చెందిన రాజంపేట నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య మహానాడుకు వెళ్లేందుకు వాహనాలను సమీకరించారు. మహానాడుకు తరలివెళ్లిన వారిలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కిరణ్ స్వామి, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీను, ఒంటిమిట్ట మాజీ ఉప మండలాధ్యక్షులు నామాల వెంకటయ్య, పార్లమెంట్ బిసి నేత ఆలూరు వెంకట సుబ్బయ్య, ఒంటిమిట్ట మండల నేత ఆలూరు ప్రసాద్, ఒంటిమిట్ట టీడీపీ మండల నాయకుడు సాదు శ్రీనివాసులు, సుండుపల్లె మండల మైనారిటీ అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, మడితాడు యూనిట్ ఇంచార్జి సైడ్ మహబూబ్ బాషా, శాకరాజుపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అనే లక్ష్మినారాయణ, సిద్దవటం మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్, మాధవరం టీడీపీ యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర బాబు, సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద, కొండమాచుపల్లి యూత్ నాయకులు, ఓబయ్య, నారాయణ సురేష్ ప్రతాప్ రెడ్డి తదితర కార్యకర్తలు ఉన్నారు.

## లంకమల అభయారణ్యంలో కూంబింగ్



**సిద్దవటం మే 27 ప్రభాతవార్త**
లంకమల అభయారణ్యంలోని సిద్దవటం రెంజ్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలలో కూంబింగ్ నిర్వహించినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. స్థానిక సిద్ధవటం అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాలతో సిద్దవటం రేంజ్ లోని కొండూరు, గొల్లపల్లి, సిద్దవటం, రోళ్ళబోడు బీట్ల నందు సమస్యాత్మక ప్రాంతాలలో సోమ, మంగ్ల, బుధ వారాలలో మూడు రోజుల పాటు కూంబింగ్ నిర్వహించనున్నమన్నారు. కూంబింగ్ చర్యలో భాగంగా అటవీ సంపద తరలిపోకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే గ్రామ ప్రజలు తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మధు, పెంచల రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**మదనపల్లి మే 27 ప్రభాతవార్త**
రూరల్ మండలం కోళ్ళబైలు 2 పంచాయతీ సచివాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్‌పై దాడి చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి లు డిమాండ్ చేశారు ఆ మేరకు మంగళవారం సీపీఐ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏవోకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం అదే పంచాయతీ వార్డ్ మెంబరుతో పాటు కొంతమంది తన అనుచరులతో సచివాలయ కార్యాలయములో విధి నిర్వహణలో ఉన్న మోహన పై విచక్షణ కోల్పోయి చెప్పులకాల్లతో తన్ని, చేతులతో బాది విచక్షణా రహితంగా దాడి చేసి గాయ పరచి, చంపుతామని బెదిరించిన వార్డు మెంబరు అతని అనుచరులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు పట్టించు కోలదని అక్రమంగా నిర్మించుకున్న ఇండ్లకు ఇంటిపన్ను విషయమై తాను వార్డు మెంబరునని ఏమీ ఆధారాల్లేని ఇండ్లకు ఇంటి పన్ను వగైరాలు చేసి ఇవ్వాలని వత్తిడి చేసి, తన మాట విన్నందుకు తన అనుచరులతో సచివాలయం లోనికి ప్రవేశించి దాడి చేసి గాయ పరచిన వార్డు మెంబరు అనుచరులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రెడ్డి, బాలు, మహేష్, నగేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాతా రమాబాయి 90వ వర్ధంతి

**మదనపల్లి మే 27 ప్రభాతవార్త**



మదనపల్లి దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మాత రమా బాయ్ 90 వ వర్ధంతి ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు. అనంతరం జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ అవని కన్న అంబేద్కర్ ఆలోచన కు అర్థాంగి అంటే నిజమైన నిర్వచనం నీవే తల్లి. జ్ఞాన అన్వేషణ కోసం, ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఆ మహనీయుడు సాగించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను గర్భస్థ శిశువు నుంచి వృద్ధాప్య పింఛన్ల మంజూరు వరకు ఇలా చెబుతూ పోతే భారత దేశ వ్యాప్తంగా ఉన్న నాస్తిక సమాజం నుంచి ఉన్న మూడ నమ్మకం అనే ప్రమాదం నుంచి ఎన్నో బానిస సంకెళ్లు వేసుకుని ఉన్న సమయంలో ఈ దారిద్ర్య నిర్మూలన కోసం జీవితాలను తృణ ప్రాయం చేసిన దంపతులు అన్నారు. మాతా రమాబాయి మీ యొక్క పాదాల కు కన్నీటి నివాళులు. మీ జీవితం నాకెంత స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు రమాబాయిపాటలు పాడి ఆమెకు నివాళులర్పించారు.

## యోగా ఆంధ్రాను జయప్రదం చేయండి

**మదనపల్లి మే 27 ప్రభాతవార్త**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమీల తెలిపారు. యోగాంధ్ర నిర్వహిస్తున్న మైదానాన్ని అధికారులతో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా విశాఖపట్నంలో రెండు లక్షల మందితో ప్రభుత్వం ఆధ్వర్యంలో యోగాసనాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తిగా నెలరోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం బీటీ కళాశాల గ్రౌండ్లో ఉదయం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు మెగా యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. యోగా చేయడాని ప్రతి ఒక్కరు దినచర్యగా చేసుకోవాలన్నారు.

## మహానాడు పేరుతో ప్రజా ధనం వృధా

### కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సాహెబ్

**మదనపల్లి మే 27 ప్రభాతవార్త**
మహానాడు పేరుతో ప్రభుత్వం ప్రజాధనం వృధా చేస్తున్నదని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్ తెలిపారు. మంగళవారం అయినపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప ప్రజలకు ఇబ్బందులు తప్ప సాధించేది ఏమీ లేదుని, ప్రత్యేక హోదా, రాష్ట్ర ప్రయోజనాలు గాలికి వదిలేసిందన్నారు. ఎడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించింది ఎమీ లేకపోయినా కూటమి భాగస్వామ్యంలోని తెలుగుదేశం పార్టీ మాత్రం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి పేరుతో చేసే మహానాడు ద్వారా ప్రజా ధనం వృధా, కడప ప్రజలకు ఇబ్బందులు తప్ప సాధించేది ఏమీ లేదన్నారు. ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏమి లేదని పెన్షన్ల కార్యక్రమం తప్ప చెప్పుకోవడానికి ఏమీ లేదన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో చేయడం రాజకీయ ఎత్తుగడ తప్ప రాయలసీమ జిల్లాల ప్రజలకు జరిగే మేలు ఏమిలేదని విమర్శలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎస్ కే భాష పాల్గొన్నారు.

## ఫలితాలలో ప్రథమం... ప్రవేశాలకై ప్రచారం..

**తొండూరు మే 27 (ప్రభాతవార్త):**
ఉన్నత పాఠశాల ఈ సంవత్సరం అకడమిక్ పరీక్షలలో, పోటీ పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. పదవతరగతిలో ఈ పాఠశాల విద్యార్థి ఏ. భవిత 581 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 500 మార్కులకు పైగా 13 మంది విద్యార్థులు సాధించారు. పాలీసెట్ లో ఈ పాఠశాల విద్యార్థులు హరికేశవ రాష్ట్ర స్థాయిలో 2826 వ ర్యాంక్, భవిత 6451 వ ర్యాంక్ సాధించారు. ఇక జాతీయ ఉపకారవేతనాల పరీక్ష లో ప్రతిభ చూపి 48 వేల రూపాయలఉపకారవేతనానికి 10 మంది ఎంపికై జిల్లా స్థాయి లో సత్తా చాటారు. ఈ విజయాలను ప్రకటిస్తూ కరపత్రాలను ముద్రించారు. పాఠశాల పరిసర గ్రామాలైన కోరవానిపల్లె, బూచుపల్లె, భద్రంపల్లె, తొండూరులలో ఉపాధ్యాయులు ప్రవేశాలకోసం ప్రచారం చేశారు. ఈ ప్రచారానికి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించినట్లు ప్రధానోపాధ్యాయుడు కె. వి. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జి. కృష్ణారెడ్డి, వి. రాజశేఖరరెడ్డి, ఎం. వి. రమణ, కె.సూరి, డి. బాబ్జి పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు వీరేశలింగం పంతులు

**బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త:**
బద్వేలు పట్టణంలో మహనీయుల ఆశయాల సాధన సమితి, ఆవాజ్ కమిటి సంయుక్త ఆధ్వర్యంలో సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 106 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విరేశలింగం చిత్రపటానికి పూలమాల వేసిన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ వీరేశలింగం పంతులు ఏప్రిల్ 16,1848 లో జన్మించి, మే 27,1919 లో మరణించారు. ఉన్నత విద్య అభ్యసించి రాజమండ్రి కళాశాల లో అధ్యాపకులు గా పనిచేసి విద్యార్థులకు విద్యతోపాటు సంస్కర్త, సామాజిక బాధ్యతలను తెలియజేశారన్నారు. స్త్రీల విద్యను, యువజన విద్య, వితంతు వివాహాలను ప్రోత్సహించి, బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని వ్యతిరేకించారు. 1961 లో రాజ్యలక్ష్మిని వివాహం చేసుకొని తన సంఘసేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేశారు. తన ముఖ్యమైన రచనలైన అభాగ్యోపాఖ్యానము, సరస్వతీ నారద విలాసము, వేశ్యాప్రియ ప్రహసనము లాంటి అనేక రచనల ద్వార సమాజాన్ని చైతన్య పరచారన్నారు. ఆవాజ్ కమిటి బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్ మాట్లాడుతూ వివేక వర్ధిని పత్రికను స్థాపించి సంఘ వ్యతిరేకుల, లంచగొండుల, దొంగ స్వాముల గుట్టు బట్టబయలు చేశా ర న్నారు. ఆయన జీవితం తరతరాల వారికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమం లో ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ బాష, జయరామి రెడ్డి, ఖాజా హుస్సేన్, దర్గా సలీం బాష, మహ్మద్ హుస్సేన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



## జాతరలో జనసేనాని..



**సుండుపల్లి, మే 27, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మడితాడు గ్రామపంచాయతీ లో శ్రీశ్రీశ్రీ చిన్నక్కమ్మ, పెద్దక్కమ్మ మరియు మడితాడమ్మ జాతర మహోత్సవం సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ పాల్గొన్నారు తదనంతరం చిన్నక్కమ్మ, పెద్దక్కమ్మ మరియు మడితాడమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ అమ్మ వార్ల ఆశీస్సులు భక్తాదులతో పాటుగా ప్రతిఒక్కరికి అందాలని కోరుకున్నారు. అదే విధంగా పలువురు శ్రేయోభిలాషులు మిత్రుల కోరిక మేరకు జోడ్డెద్దుల విద్యుత్ దీపాలంకరణల చాందని బండిని చోదించారు. అలానే అమ్మ వార్ల జాతర పురస్కరించుకుని భక్తులందరూ మొక్కులు చెల్లించుకునేందుకు బోనాలు సమర్పణలో వివిధ రకాల రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో చాందని బండ్లు చెక్కభజనలు కోలాటాలు డిజెలు డప్పులు వాయిద్యాలు బాణసంచాలు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు స్థానికులు గ్రామస్థులు గ్రామపెద్దలు ప్రజాప్రతినిధులు జనసైనికులు కూటమి శ్రేణులు, అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి జాతర మహోత్సవాన్ని ఆనందంగా తిలకించారు.

## యోగాంధ్రాను విజయవంతం చేయండి



క్రీడ మైదానాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్, పీవీఎస్ లక్ష్మి

**పీలేరు మే 27 ప్రభాతవార్త :**
పీలేరు పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించే యోగ డే సదస్సును విజయవంతం చేయాలని తహసిల్దార్ భీమేశ్వరరావు పిలుపునిచ్చారు మంగళవారం ఆయన పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు చేసామని చెప్పారు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యోగాడే సదస్సుకు బుధవారం ఉదయం 5:30 కు క్రీడా మైదానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. దైనందిన మానవ జీవితంలో యోగ అనేది సర్వరోగ నివారిణిగా పేరుగాంచిందని తహసిల్దార్ అన్నారు పని ఒత్తిళ్ల కారణంగా ఇతర సమస్యలతో మానసిక ప్రశాంతతను కోల్పోతున్న ప్రజలకు యోగా అనేది ఒక దివ్య ఔషధమని తహసిల్దార్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పిఎం రిలీఫ్ ఫండ్



ప్రధానమంత్రి ఫండ్‌ను బాధితులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**పీలేరు మే 27 ప్రభాతవార్త :**
మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం పంపిణీ చేసినట్లు వైఎస్ఆర్సిపి మైనార్టీ యువ నాయకుడు మండల ఉపాధ్యక్షుడు వేంపల్లి బావాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలికిరి మండలం మేడీకుర్తి గ్రామం ఆసాది వారి పల్లికి చెందిన టి నాగార్జున భార్య అయిన టి సంధ్యకు అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేసుకున్న దానివలన రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారం, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో, ప్రధానమంత్రి ఫండ్ మంజూరు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు వేంపల్లి ఫయాజ్, మండల దూదేకుల సంఘం అధ్యక్షుడు నజీర్ భాష, యాసన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రామసముద్రం మే 27 ప్రభాతవార్త**
రామసముద్రం మండలం మినికి గ్రామం లో వెలిసిన శ్రీ కల్యాణ వెంకటరమణ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 29నుండి ప్రారంభ వేడుకలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టర్ మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు తెలిపారు. అర్చకులు శ్రీధర్ బట్టర్, త్రివిక్రమ్ సురేష్ గ్రామ పెద్దలు గ్రామస్తులు మాట్లాడుతూ మినికి గ్రామం లో వెలిసిన వందల ఏళ్ల నాటి చరిత్ర గల శ్రీకళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం నందు ఆదివారం నుంచి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు, 29తేది గురువారం ఉదయం అభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం రాత్రి 7గంటలకు అంకురార్పణ, ధ్వాజారోహనం, బలిహరణ ఉత్సవం రాత్రి సీతారామాంజనేయ స్వామి ఊరేగింపు ,30తేది న శుక్రవారం కళశారాధనం, హోమం, బలిహరణ, మహా మంగళహారతి, రాత్రి స్వామి వారికి కళ్యాణోత్సవం 31 తేదిన ఉట్లోత్సవం అన్నదానం, 1తేదిన దీపోత్సవం, పుష్పపల్లకి, పౌరాణిక నాటకం 2వ తేదీన ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, మహా మంగళ హారతి సాయంత్రం ధ్వజా అవరోహణము 2వ తేదీన శయనోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుక మండలంలోని నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి స్వామి కృప యొక్క పాత్ర కాగలరని గ్రామ పెద్దలు గ్రామస్థులు తెలిపారు.

## ఈతకు వెళ్లి ఇంటర్ విద్యార్థి మృతి.

**తొండూరు మే 27 (ప్రభాతవార్త):**
బంధువులతో కలిసి ఈత కోసం వెళ్లి బావిలో మునిగి ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలో మంగళవారం జరిగింది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తొండూరు మండల ఊడవగండ్ల గ్రామానికి చెందిన దాసరి దేవా సాయి యల్లారెడ్డి (17) బంధువులతో కలిసి గ్రామంలోని బావికి ఈతకు వెళ్ళినారు. అందరు సరదాగా ఈతలాడుతున్న క్రమంలో దేవసాయి ప్రమాదవశాస్తు బావిలోని మెటీకాల కింద ఉండిపోవడంతో శ్వాస ఆడక మృతి చెందాడు. గంట సేపు ఆలస్యం కావడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు అగ్నిమపాక సిబ్బంది వచ్చి చాలా సేపు శ్రమించి మృతదేహాన్ని వెలికితీశారు. బెంగళూరు లో ఉన్న తల్లిదండ్రులు సమాచారం తెలుసుకున్న రోదిస్తూ స్వాగ్రామానికి వస్తున్నారు.

## మహానాడుకు జన తరంగమై కదలిరండి.

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి.



**తంబళ్లపల్లె మే 27 ప్రభాతవార్త ః**
నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి టిడిపి కుటుంబ సభ్యులు, మహిళా సమైక్య సభ్యులు, ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు జన తరంగమై పెద్ద ఎత్తున తరలి రావాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు తోపాటు ఆరు మండలాల నుండి మండల స్థాయి నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, క్రియాశీలక నాయకులతో కలసి కడప మహానాడు ప్రతినిధుల సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, మంత్రులు, పార్టీ అధినాయకులతో కలసి తంబళ్లపల్లె సమస్యలను భవిష్యత్తు ప్రణాళికను వారికి వివరించారు. ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, యువత, రైతులు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున మహానాడుకు హాజరుకావాలని వారిని తరలించడానికి మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, గ్రామ కమిటీ, బూత్ కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందించాలని సూచనలు చేశారు. అదేవిధంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో మన పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం లో నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన వెంట రాష్ట్ర బిసి టిడిపి ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, గుత్తికొండ త్యాగరాజు, కురబలకోట మండల కన్వీనర్ వైసీ సురేంద్ర, కన్నెమడుగు బాబు నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

## వీరపునాయునిపల్లెలో దారుణ హత్య

**వీరపునాయినిపల్లి ,మే 27, ప్రభతవార్త :**
మండల కేంద్రమైన వీరపు నాయుని పల్లెలోని ఎస్సీ కాలనీకి చెందిన అన్వేల ఆంజనేయులు (48) అనే వ్యక్తి దారుణ హత్యకు గురి అయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో తన ఇంటి నుంచి రోడ్డులోకి వచ్చి తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఇతను ఎస్సీ కాలనీ రోడ్డులోని నుంచి ఇంటికి రా వాహనంలో గుర్తు తెలియని దుండగులు దాడి చేసి కత్తితో దాడి చేసి గొంతు కోసి హత్య చేసినట్లు తెలిసింది ఈ విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని ఆంజనేయులు వేంపల్లి ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు అప్పటికే ఇతను మృతి చెందినట్లు డాక్టరువీకరించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ పోలీస్ లతో హుటా కొట్టిన సంఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మరి కొందరి వ్యక్తులపై అనుమానం ఉన్నట్లు ఎస్సై కి ఫిర్యాదులో పేర్కొంది మిత్రుడి భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారిస్తున్నారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.



దారుణ హత్యకు గురి అయిన ఆంజనేయులు

## మహానాడుకు భారీగా తరలిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**కలికిరి, మే 27, ప్రభాతవార్త:**
కడపలో తెదేపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు పండగకు మంగళవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మహానాడు కార్యక్రమంలో తమ నాయకుడు తమ ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలవడం తెదేపా నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లువిరిసాయి. మహానాడు కార్యక్రమం విజయవంతం చేసేందుకు కమిటీలో ప్రాధాన్యం చోటు చేసుకొని నియమించడం తమ ఎమ్మెల్యే గౌరవాన్ని మహానాడులో నిలిపేందుకు గ్రామాల్లో క్షేత్రస్తాయిలో తెదేపా నాయకులు కార్యకర్తలను తరలించేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే రాజంపేట పార్లమెంటు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, పీలేరు నియోజకవర్గం మండలాల నుంచి యువకులు, మహిళలు అత్యధిక వాహనాల్లో తరలివచ్చేలా చర్యలు చేపట్టారు. తెదేపా మండల స్థాయి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, తెదేపా సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లో పర్యటిస్తూ కార్యకర్తలను మహానాడుకు తరలించేందుకు వాహనాలను, బస్సులను సిద్ధం చేసుకున్నారు. మంగళవారం మహానాడు కార్యక్రమం మొదటి రోజు ప్రారంభం కావడంతో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు వేలాది మంది మహిళలు, నాయకులు, కార్యకర్తలు కడపకు తరలివచ్చారు. 3 రోజులు జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. మహానాడుకు నాయకులను, కార్యకర్తలను తరలించేందుకు తెదేపా సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి, నాయకులు కె.సహదేవరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాలతి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సనావుల్లా, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ తనయుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, తెదేపా నాయకులు రమేష్ శెట్టి, పీలేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్తీశ్వర్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా సీనియర్ నాయకులు ఎం.ఆనందరెడ్డి, కలికిరి మండలం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కొటాల చల్లయ్య, సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, గుట్టపాలెం టీడీపీ నాయకులు కంభం వెంకట రమణారెడ్డి, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్, టీడీపీ సీనియర్‌నాయకులు వాటర్ షెడ్ రవి, పలువురు మహానాడు కార్యక్రమం విజయవంతానికి చర్యలు చేపట్టారు.



## మహానాడుకు కదిలిన తెలుగు తమ్ముళ్లు



రామాపురం మే 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 43వ మహానాడు ను ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడుకు మండలంలోని తెలుగు తమ్ములు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు మండలంలోలక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి సమన్వయం తో చిట్లూరు గ్రామంలో సురేందర్ రెడ్డి చిన్న కృష్ణారెడ్డి రామకృష్ణ గౌడ్ యువగళం వాలంటరీ ఓబులేష్ ఆధ్వర్యంలో నల్లగుట్టపల్లి పంచాయతీలో అంజనారెడ్డి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సరస్వతి పల్లె సర్పంచి మునీర్ భాష అన్నయ్య ఆధ్వర్యంలో గువ్వల చెరువు కసి రెడ్డి గారి పల్లె గోపగుడిపల్లి పంచాయతీలలో చంద్రమోళి ఆధ్వర్యంలో హసనాపురం పంచాయతీ మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి హరినాథ్ రెడ్డి సహదేవరెడ్డి ఆధ్వర్యంలో రాచపల్లి పంచాయతీలో రెడ్డయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు.

## ఏం...జహా...బాగున్నావా

### మహానాడులో ఎమ్మెల్యేను పలకరించిన సీఎం



ఎమ్మెల్యేను పలకరిస్తున్న సీఎం

మదనపల్లి మే27 ప్రభాతవార్త

ఏం జహా బాగున్నావా అంటూ మహానాడులో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలకరించారు. మంగళవారం తొలిరోజు జరిగిన కడప మహానాడు సమావేశం రాజకీయంగా ప్రత్యేకంగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి సభ వేదిక పైకి వచ్చిన క్షణం, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ను ఆప్యాయంగా పలకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. చంద్రబాబు నాయుడు వైపు నుంచి వచ్చిన ఆహ్వానం చూసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఎంతో గౌరవంగా ముఖ్యమంత్రికి నమస్కరించారు. ఇద్దరి మధ్య పలకరింపు ఆప్యాయతగా సాగింది. రాజకీయల పై కాకుండా అభివృద్ధి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఇది సూచించినట్టు కనిపించింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కడప మహానాడు ఒక చారిత్రక సంఘటనగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, తాను కూడా అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందించడానికి సిద్ధమని తెలిపారు. మహానాడు వేదికపై చోటుచేసుకున్న ఈ సంఘటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అనుచరులతో కలిసి మహానాడు సభకు హాజరవడం జరిగింది.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారంలో భాగంగా పురపాలక కార్యాలయం వద్ద మంగళవారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మేనేజర్ హరినాథ్ మరియు మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం, అంతిమంగా ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయ పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆఫీసు సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా ద్వారా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్,

### ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి,

మైదుకూరు, మే 27, ప్రభాతవార్త:

యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల అధ్యాపకులు రాధా రామ్, యోగ యొక్క ప్రాముఖ్యత మరియు విశిష్టతలను విద్యార్థులకు వివరించి, ప్రతి దినం తప్పనిసరిగా యోగ మెడిటేషన్ అభ్యాసం వల్ల మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా హాయిగా ఆనందంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేని జీవితం గడుపుటకు దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉన్నారని మరి ముఖ్యంగా ముప్పై సంవత్సరాలకే హృదయ సంబంధ వ్యాధులు, చక్కర వ్యాధి, బిపి, స్థూలకాయం, సంతానం కలగకపోవడం వంటి అనేక సమస్యలు ఎక్కువ అవుతూ ఉన్నాయని, తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లు భారతదేశంలో షుగర్ (చక్కెర వ్యాధి) క్యాపిటల్ గా ఆంధ్రప్రదేశ్ మారటం అతి దగ్గరలో ఉన్నదని గ్రహించిన ముఖ్యమంత్రివర్యులు యోగాంధ్ర మాసొత్సవాలను జరపటం శుభపరిణామం అని, విద్యార్థులు అధ్యాపకులు ప్రతి వ్యక్తి యోగాను సుశిక్షులైన గురువు దగ్గర అభ్యాసం చేసి ప్రతి దినం తప్పనిసరిగా యోగా మెడిటేషన్ సాధన ద్వారా ఆరోగ్య ఆంధ్రగా మారవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు ప్రాణాయామ, సూక్ష్మ వ్యాయామాలు, మరియు వివిధ యోగాసనాలను చేయిస్తూ వాటి లాభాలను మరియు మెలకువలను గురించి అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, శివకృష్ణ, శివ, శ్రీ వర్ధన్, చెన్ రాయుడు బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మహానాడు అనంతరం కరోనా వ్యాప్తికి బాధ్యత టిడిపిదే

### వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజం

ప్రొద్దుటూరు మే 27 ప్రభాతవార్త

మూడు రోజులపాటు కడపలో ఆర్భాటంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం అనంతరం రాష్ట్రంలో కరోనా వ్యాప్తికి తెలుగుదేశం పార్టీ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కరోనా కేసులు నమోదు పెరుగుతున్న నేపథ్యంలో మహానాడు పేరుతో తెలుగుదేశం పార్టీ కడపలో ఆర్భాటంగా నిర్వహిస్తూ ఐదు లక్షల మందిని ఒకే చోట చేర్చి బహిరంగ సభ ఏర్పాటు చేయడాన్ని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి మహానాడు కార్యక్రమానికి ప్రజలను కడపకు తరలించడంతో కరోనా వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహానాడు అనంతరం కేసుల నమోదు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసులు నమోదు అధికారం కావడానికి కారణం తెలుగుదేశం పార్టీ అవుతుందని దానికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి చేసి రాష్ట్రాన్ని నాశనం చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా ఉందని విమర్శించారు. మహానాడు పేరుతో కడపలో విచ్చలవిడిగా పసుపు వయం చేయడంతో పాటు నట్ట నడిరోడ్డులో ఉన్న స్వర్గీయ వైయస్సార్ విగ్రహం ఉన్న కూడలి చుట్టూ పసుపు జెండాలు కట్టి వైయస్సార్ విగ్రహం కనబడకుండా చేయడం సరికాదన్నారు. రాము ఎన్నడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు కట్టలేదని గుర్తు చేశారు. తమకంటూ ఒక



రోజు వస్తుందని అదే రోజు వస్తే ఎన్టీఆర్ విగ్రహానికి కాదు తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా రాష్ట్రానికి ప్రజలకు ఏం వరగపెట్టామని మహానాడులో చర్చిస్తారని ఆయన నిలదీశారు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకపోగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను రద్దు చేశామని చర్చిస్తారా అని ప్రశ్నించారు. టిడిపి హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూడా తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇంతవరకు ఏ సంక్షేమ పథకం అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పట్టని చంద్రబాబు మహానాడు ను ఆర్భాటంగా నిర్వహిస్తామని రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం పై చర్చిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మెగా యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను

## పకడ్బందీగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

మదనపల్లె, మే 27 ప్రభాతవార్త

మదనపల్లి బీటీ కాలేజీ మైదానంలో బుధవారం 28ననిర్వహించే మెగా యోగా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మదనపల్లె బెంగళూరు రోడ్లోని బీటీ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమానికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ నిర్వహించనున్న మెగా యోగ కార్యక్రమ నిర్వహణపై అధికారులతో వివిధ అంశాలలో చర్చించారు. మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. యోగా చేయడానికి అణువుగా మైదానంలో మ్యాట్ ఏర్పాటు చేయాలని, వచ్చిన వారందరికీ త్రాగునీటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. శిక్షకులు చెప్పే యోగ ఆసనం అందరికీ వినపడేలా మైక్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో పాల్గొనే అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు, ఏఎన్ఎంలు, మెడికల్ అధికారులు, ఆశాలు క్రమశిక్షణతో సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దార్ ధనుంజయులు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, డిఆర్డిఏ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు



ఆలయ కమిటీ సభ్యులతో ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి

పీలేరు మే 27 ప్రభాతవార్త:

వాల్మీకిపురం మండలంలోని గండబోయినపల్లి కోటలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన శ్రీ సత్యమ్మ తల్లి గంగ జాతర మే 25, 26 తేదీలలో (ఆదివారం, సోమవారం) భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ జాతరలో వేలాది మంది భక్తులు దూరదూరాల నుంచి హాజరై, అమ్మవారిని దర్శించుకొని శ్రీ సత్యమ్మ తల్లి కృపకు పాత్రులయ్యారు. జాతర విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భక్తులు, ప్రముఖులు, ప్రభుత్వాధికారులు, కళాకారులు, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం," అని తెలిపారు. కడపలో జరగనున్న మినీ మహానాడు ఏర్పాట్లలో జన సేకరణ బాధ్యతలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నప్పటికీ, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమయం కేటాయించి అమ్మవారిని దర్శించుకోవడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కి కూడా కృతజ్ఞతలు తెలిపారు. జాతర అనంతరం మంగళవారం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతర విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యమైనది. మీరు అందించిన సహకారం మాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మీకు, మీ కుటుంబ సభ్యులకు శ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం," అని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు ఆలయ ధర్మకర్త పులి సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, చక్రపాణి, అమర్నాథ్ రెడ్డి, ఎన్. సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గురప్ప, ఓబుల్ రెడ్డి, రమేష్ బాబు, శేఖర్, హరి, ఇతర గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విధుల్లో ఉన్న వారిపై దాడులు చేస్తే

## చట్టపరంగా కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

మదనపల్లి మే 27 ప్రభాతవార్త

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ విధుల్లో ఉన్న వారిపై దాడులు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారంఆయన ఒక ప్రకటనను జారీ చేశారు. మదనపల్లి రూరల్ పరిధిలోని కోళ్లబైలు గ్రామం 2 నందు 8వ వార్డు సభ్యుడు సోమ శేఖర్ సర్వే నెంబర్ 633 లో అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్నారు. ఇతను వైయస్ఆర్సీపీ పార్టీ వార్డు మెంబర్ గా ఉన్నారు. సదరు ఇంటిని సరైన పత్రాలు లేకుండా ఆన్లైన్లో ఇంటి పన్ను నమోదు చేయాలని 26న సోమవారం డిజిటల్ అసిస్టెంట్ కు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్నారని, సరైన ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వనందున ఆన్లైన్ నందు ఇంటి పన్ను కింద ఎంట్రీ చేయడానికి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వి. మోహన్ వ్యతిరేకించారు. దీంతో వైఎస్సార్ సీపీకి చెందిన వార్డు సభ్యుడు సోమశేఖర అసభ్య పదజాలంతో డిజిటల్ అసిస్టెంట్ ను దూషిస్తూ అతనిపై దాడి చేసి కొట్టడం జరిగింది. ఈ విషయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి వెళ్ళింది. ప్రభుత్వ విధుల్లో ఉన్న ఉద్యోగిపై వైయస్సార్సీపికి చెందిన వ్యక్తి దాడి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా వెళ్ళింది. ఈ అంశాన్ని ప్రభుత్వం కూడా సీరియస్ గా తీసుకుంది. ఉద్యోగి పై దాడి చేసిన సదరు వార్డు సభ్యుడు సోమశేఖర్ పై వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 138/2025తో ఐపిసి సెక్షన్ 323 మరియు 324, 353, 506కింద అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. అంతేగాక కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించుకున్న ఇంటిని కూడా మంగళవారం రెవిన్యూ అధికారులు జేసిబితో పూర్తిగా నేలమట్టం చేసి తొలగించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని విధి నిర్వహణలో ఉన్న వారిపై దాడులు చేయడం, అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం చట్టపరంగా నేరం. ఏదైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి. అంతేతప్ప అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం, దాడులు చేయడం సహేతకం కాదని, ఇలాంటి వాటిని ఎంత ఎంతవరకు సహించమన్నారు



జెసిబి తో ఇల్లు కూలుస్తున్న దృశ్యం

## మహానాడులో రాజంపేట, రైల్వేకోడూరు నేతలు

### వాలంటీర్‌గా పనిచేసిన డీసీఎంఎస్ చైర్మెన్ వై.జయప్రకాష్

రాజంపేట అర్బన్, మే 27, ప్రభాతవార్త:

మహానాడు మొదటి రోజు మంగళవారం రాజంపేట, రైల్వేకోడూరు నియోజికవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. పార్టీ శ్రేణులకు సీనియర్ నాయకులు, ముఖ్య నేతలు నేతృత్వం వహించి వెళ్లారు. మహానాడులో ముఖ్య నేతలతో రాజంపేట, రైల్వేకోడూరు నియోజికవర్గ నేతలు పలువురు మంత్రులను, సీనియర్ నేతలను కలిశారు. డీసీఎంఎస్ చైర్మెన్‌గా ఇటివలే నియమింపబడ్డ రైల్వేకోడూరు నియోజికవర్గానికి చెందిన వై.జయప్రకాష్ ఓ సాధారణ వాలంటీర్‌లా మహానాడులో తలకు పసుపు రంగు రుమాలు కట్టి పనిచేయడం విశేషం. అటు రైల్వేకోడూరు నేతలతోనూ ఇటు రాజంపేట నియోజికవర్గ నేతలతో ఆయన కలిశారు. సాయంత్రం వరకు వాలంటీర్‌గానే సేవలు చేశారు. అలాగే మహానాడుకు రాజంపేట మండలానికి చెందిన పార్టీ నాయకులు దొంతం శివప్రసాద్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్నారాయణ చౌదరి, కాపు నాడు నేత ఎస్వీ రమణ, రాష్ట్ర కల్లుగీతా ఆర్థిక సహకార



సంస్థ మాజీ డైరెక్టర్ కోమర వెంకటనరసయ్య, రైల్వేకోడూరు నియోజికవర్గ నేత కస్తూరి విశ్వనాధ నాయుడు, సీనియర్ నేత విశ్వేశ్వర నాయుడుతో పాటు పార్టీ సీనియర్ నేతలు ఆయన అనుచరులు మహానాడుకు తరలివెళ్లారు.





## పిల్లల అక్రమ రవాణా

## హంతకుల కంటే ప్రమాదకరం

### (పిల్లలను అమ్మేవారు, కొనేవారు కూడా నేరస్తులే-సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, మే 27 ప్రభాతవార్త :

పిల్లల అక్రమ రవాణాకు పాల్పడుతున్నవారు సమాజానికి అత్యంత ప్రమాదకరం అని, హంతకుల కంటే ప్రమాదకరమైన వారని, అటువంటి నిందితులను కోర్టు ముందు నిలబెట్టాలని, పిల్లలను అమ్ముతున్నవారు, కొంటున్నవారు కూడా చట్టం ముందు దోషులేనని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొనింది. నవజాత శిషువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లుగా వచ్చిన వార్తలపై ధర్మాసనం సుమోటాగా విచారణ చేపట్టి ఢిల్లీ సమీప ప్రాంతాలలో నవజాత శిషువులను 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు, ఇందుకుగాను పెద్ద పెద్ద గ్యాంగ్‌లు కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని కోర్టు గుర్తు చేసింది. నిందితులలో చాలా మంది హ్యాబిచువల్ అఫెండర్స్ అని తెలిసిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇటీవల ఢిల్లీలో ఆరుగురు పిల్లలు అదృశ్యమవ్వడంపై ధర్మాసనం తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ ఢిల్లీలో చిన్నారుల అక్రమ రవాణా కేసులు గతంలో కంటే కూడా మరింత పెరిగాయని విచారం వ్యక్తం చేస్తూనే ఈ రాకెట్ సూత్రదారుల అరెస్టుకు చర్యలు ముమ్మరం చేయాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అయితే కొన్ని సందర్భాలలో వారి తల్లిదండ్రులలో పిల్లలను విక్రయిస్తున్నట్లు ధర్మాసనం దృష్టికి పోలీసులు తీసుకెళ్ళగా అలాంటి పిల్లలను పట్టుకుని వారి తల్లిదండ్రులకు అప్పగిస్తే వారు చిన్నారులను స్వీకరించడం లేదని ధర్మాసనమునకు పోలీసులు వివరించారు. అయితే కాపాడిన పిల్లలను తల్లిదండ్రులు తిరిగి తీసుకోకపోతే వారి బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకోవాలని ధర్మాసనం సుస్పష్టం చేస్తూ తే.15.4.2025 దీన తీర్పును వెలువరించింది. (ననన ఎదిరి స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ క్రిమినల్ అప్పీల్ నెం.1927/2025/అరైజింగ్ ఔట్ ఆఫ్ ఎస్ఎల్పి (సిఆర్ఎల్) నెం.4658 /2025)

## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

మైదుకూరు, మే 27, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ ఎస్ డిసి), సీడప్ మరియు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వారి ఆధ్వర్యంలో మే 30 వ తేదీన ఉదయం 9 గంటలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ మైదుకూరు బద్వేల్ రోడ్డు కళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడుచున్నదని కళాశాల కరస్పాండెంట్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి (భరత్) తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు 13 ప్రముఖ కంపెనీలు విచ్చేస్తున్నాయి ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ,పీజీ ,డిప్లొమా అభ్యర్థులు పాల్గొనవచ్చును. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లు, బయోడేటా, ఆధార్, పాస్పోర్ట్ సైజు ఫోటోతో హాజరుకావలెను. ఇంటర్వ్యూ ప్రాతిపదికన ఎంపిక చేయబడును. ఆకర్షణీయమైన వేతనము కలదు. మైదుకూరు, మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు... మరిన్ని వివరాలకు ఏపి.యస్ .యస్. డి .సి కోఆర్డినేటర్ జి.శివ క్రిష్ణ (9398348760), నరసింహులు (9182335843)ను సంప్రదించండి.

## వసతి గృహన్ని మంజూరు చేయండి

వేంపల్లె :మే 27:(ప్రభాత వార్త)

పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లెలో విద్యార్థుల కొరకు కమ్యూనిటీ వసతి గృహన్ని మంజూరు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామిని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు వసతి గృహం మంజూరు కొరకు వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని వేంపల్లె గ్రామంలో పెండ్లిమర్రి, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు అయా మండలాల రైతులు, ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. వేంపల్లెలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలతో పాటు ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఉన్నట్లు చెప్పారు. దీంతో ఆయా మండలాల నుండి వేంపల్లె గ్రామంలో ఉన్న కళాశాలలో విద్యార్థులకు విద్యాను అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి ప్రతి రోజూ విద్యార్థులు విద్యను నేర్చుకొనేందుకు వస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. కాబట్టి ఆయా డిగ్రీ, జూనియర్ కళాశాలలో చదివే బాలికలకు, బాలురులకు ప్రత్యక వసతి గృహలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కమ్యూనిటీ వసతి గృహలు ఉండడం వలన విద్యార్థులు అ వసతి గృహల్లో ఉండి కళాశాలలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులకు వసతి గృహలు వేంపల్లెలో లేక పోవడం వలన చాలా మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపి వేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు బాలుర, బాలికలకు ప్రత్యేక వసతి గృహలను మంజూరు చేయాలని కోరారు. ఈ వినత పత్రం అందజేసిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.






వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె,
రైల్వేకోడూరు రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, సికెదిన్నె, మైదుకూరు రూరల్
మైలవరం, పులివెందుల అర్బన్, బద్వేలు
రూరల్. గోపవరం, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదిలు : 26.05.2025 నుండి 31.05.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086



మహానాడు మన కడపలో ...

# తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా....































వార్త
మహానాడుకు
అంతా రెడీ




తెలుగుదేశం పిలుస్తోంది
రా... కదలిరా...
తెలుగు జాతి ఆత్మ గౌరవానికి
చిరునామా తెలుగుదేశం పార్టీ...
స్వర్గీయ శ్రీ నందమూరి
తారక రామారావు గారు స్థాపించిన
తెలుగుదేశం పార్టీ
అనతికాలంలోనే అధికారం
వైపు నడిపించిన మహా నాయకుడు
అన్న ఎన్టీఆర్ గారి జయంతి
సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ...
మహానాడు
ఎమ్.షాజహాన్ బాషా
ఎమ్మెల్యే, మదనపల్లె


తెలుగుదేశం
పిలుస్తోంది
రా... కదలిరా...
మహానాడు
అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా మార్చే దిశగా...
నిత్య శ్రామికుడు, నిత్య స్వాప్నికుడు...
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
తెలుగు ప్రజల మహా పండుగ
'మహానాడు'కు
కడపకు విచ్చేసిన శుభవేళ...
స్వాగత సుమాంజలులు...
మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
(బి.టెక్.రవి), పులివెందుల


'మహానాడు'కు స్వాగతం-సుస్వాగతం
అంగరంగ వైభవంగా,
పసుపుదళం
పులకించగా తెలుగుదేశం
మహావేడుక మహానాడు
మన తెలుగుజాతి ఔన్నత్యాన్ని
చాటి చెప్పిన యుగ పురుషుడు
విశ్వవిఖ్యాత నటరత్న పద్మశ్రీ
స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి
సందర్భంగా వైభవంగా జరుగుతున్న ఈ పండుగకు తెలుగింటి ఆడపడుచులకు,
అన్నతమ్ముళ్ళకు, అక్కచెల్లెమ్మలు అందరికీ స్వాగతం... సుస్వాగతం...
ఆర్.జె.వెంకటేష్ పార్లమెంట్ టిడిపి పార్టీ అధికార ప్రతినిధి
సుధాకర్ రావు జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు
రాజన్న మండల మాజీ పార్టీ అధ్యక్షులు
దేవేందర్ రెడ్డి అధ్యక్షులు బా హద ప్రాజెక్ట్
ఎం. రామకృష్ణ మాజీ ఎంపిపి
ఎ.మల్లికార్జున యాదవ్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి
ఎ. పారిజాత మాజీ ఎంపిపి
లక్ష్మన్న బీసీ సాధికారత సమితి జిల్లా కన్వీనర్
ఓబుల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు
శ్రీనివాసులు రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు
రెడ్డప్ప రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు
నరేంద్ర పార్టీ సీనియర్ నాయకులు
కె. రెడ్డెప్ప తవలం సర్పంచ్
పి. రమణ మాజీ సర్పంచ్, ముష్టూర్
శ్రీరాములు మాజీ సర్పంచ్ నిమ్మనపల్లి
రఫీ మాజీ సర్పంచ్ కొండయ్యగారి పల్లి
దామోదర్ రెడ్డి టీసీ మెంబర్ బహుదా ప్రాజెక్ట్
చెండ్రాయుడు పార్టీ సీనియర్ నాయకుడు
ఎం.జయరామ్ పార్టీ సీనియర్ నాయకుడు
పి.రెడ్డెప్ప అధ్యక్షులు కొండ వంక చెరువు తవలం



రండి.. తరలిరండి...!
'మహానాడు'కు స్వాగతం-సుస్వాగతం
మహానాడు
కడపలో జరుగు మహానాడు
ఉత్సవాలకు పీలేరు నియోజకవర్గ
ప్రజలందరూ విరివిగా
పాల్గొని
జయప్రదం
చేయవలెనని
మనసారా
కోరుకుంటూ...
విచ్చేయు నాయకులకు మా హృదయపూర్వక
స్వాగతం పలుకుతున్నాం...
కుప్పం రవిచంద్ర రెడ్డి
టిడిపి నాయకులు,
కె.వి.పల్లె మండలం.
పులి సత్యనారాయణ రెడ్డి
టిడిపి నాయకులు,
వాల్మీకిపురం
గండబోయినపల్లి సత్తెమ్మతల్లి చైర్మన్
శ్రీనివాస వర్మ
కలికిరి మార్కెట్
కమిటీ డైరెక్టర్
బాబ్రీ మౌలా
టిడిపి మైనార్టీ యువ నాయకులు
పీలేరు నియోజకవర్గం
నల్లారి అమర్‌నాథ్ రెడ్డి
టిడిపి యువ నాయకులు
పీలేరు నియోజకవర్గం